విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 14, మార్చి 2024

జెండా అపహరణ దుండగులను గుర్తించడంలో అంతర్యమేంటో- సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర-అవుకు: ఏఐటీయూసీ జెండాను అపహరించిన దుండగులను ఇంత వరకు గుర్తించకపోవడంలో ఆంతర్యమేం టోనని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. జనవరి 20న మండల కేంద్రమైన అవుకు బస్టాండ్ వద్ద ఆటో కార్మికులు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అదేరోజు రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మూతికి మాస్కులు కట్టుకుని ఏఐటీయూసీ జెండాను అపహరించారు. ఆటో కార్మికులు జనవరి 21న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిబ్రవరి 10న కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు కేసునమోదు చేశారు తప్పా ఇంత వరకు అందుకు సంబంధించిన సమాచారం సేకరించలేకపోవడం బాధాకరమన్నారు. అవుకులోని బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరించిన ప్రాంతాన్ని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణలు గురువారం పరిశీలించారు. అనంతరం అవుకు ఎస్సై కిరణ్‌బాబును కలిసి జెండా అపహరించిన దుండగులను వెంటనే అరెస్టు చేసి ఏఐటీయూసీ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, అవుకు పట్టణ ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు నాగాంజనేయులు, బాలవుసేని, శివ, సుభాన్, సోను, షేక్ అలీ, విజయ నాయక్, నమ్యా నాయక్, రవి నాయక్, డీలర్ హుసేని,మెకానిక్ మల్లి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం గారూ.. జోళదరాసి..రాజోలి రిజర్వాయర్లకు నిధులు కేటాయించండి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెలకుంట్ల బుధవారం రైతు భవనంలో కుందూ నది పోరాట సమితి కామినేని గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 23 డిసెంబరు 2019న పునాది రాళ్ళు వేయడం, టెండర్లు కూడా పూర్తి చేసుకొని ముంపు రైతుల పొలాలకు రేట్లు ఖాయం చేసుకొని వాళ్ళతో అగ్రిమెంట్లు కూడా చేసుకోవడం జరిగిందన్నారు. వీలైనంత త్వరలోనే నష్ట పరిహారం ఇస్తామన్నారు. కానీ వారికి ఇంత వరకు అందలేదని కుందూ పోరాట సమితి కన్వీనర్ కామని వేణుగోపాల్ రెడ్డి సీఎం విజ్ఞప్తి చేశారు. గురువారం సీఎం వస్తున్నారనీ జలాశయాల నిర్మాణంలో పొలాలు కోల్పోయిన రైతుల పరిస్థితి బాగా లేదన్నారు.ఆపొలాన్ని ఎవరికీ అమ్మడానికి గానీ బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడానికి గానీ అవకాశం లేకపోవడంతో వారు ఆర్థిక అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు. రెండు రిజర్వాయర్ల ముంపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తాను గత 20 ఏళ్లుగా ప్రతిపాదిస్తున్న కుందూలో చెక్‌డ్యామ్‌లు బ్రిడ్జి కమ్ బ్యారేజ్‌లు కనీసం కొన్ని అయినా రిజర్వాయర్లతో పాటు నిర్మిస్తే కుందూ పరివాహక ప్రాంతాల్లో అస్సలు నీటి ఎద్దడి వుండదన్నారు. ఈఏడాది లాగా కుందూ ఎండిపోవడం అనేది ఉండదని గుర్తు చేశారు. కుందూలో నీరు జీలగా పారుతున్నాయి. ఇప్పటికి తాగునీటి సమస్య ఎక్కువగా ఉండదనీ రానున్న మూడు నెలలు నీటి సమస్య మరింత జఠిలంగా మారే ప్రమాదముందన్నారు. కుందూ పరివాహక ప్రాంతం సాగు, తాగునీటి పరిష్కారం కుందూలో రిజర్వాయర్ల నిర్మాణం చెక్‌డ్యామ్‌లు బ్రిడ్జికమ్ బ్యారేజ్‌ల నిర్మాణాలతో మాత్రమే వాటికి పరిష్కారం సాధ్యమవుతుందని అవుతుందని ఆయన వెల్లడించారు.

ఆజీవో రద్దు చేయాల్సిందే

విశాలాంధ్ర -బనగానపల్లె : బనగానపల్లె పర్యటనకు గురువారం హాజరు కానున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎస్టీ కులస్తులకు తీరని అన్యాయం చేసే జీవో నెంబర్ 52 రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని బుధవారం గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షుడు కాలింగ రాముడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ పట్టణంలోని పలు సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లేందుకు అధికారులు తనకు అవకాశం కల్పించాలన్నారు. అలాగే జీవో నెంబర్ 52 రద్దు ప్రకటించకపోతే ఎస్టీలు అయిన ఎరుకల, సుగాలి, చెంచు, యానాది ఓట్లు వైసీపీకి దూరమవుతారని ఆయన హెచ్చరించారు.

పంచాయతీ సెస్‌లతోనే గ్రంథాలయాల అభివృద్ధి

విశాలాంధ్ర-వెలుగోడు : గ్రామ పంచాయతీలు ఇచ్చే సెస్‌ల నిధులతోనే గ్రంథాలయాల అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు సెస్ సక్రమంగా చెల్లించిన యెడల గ్రంథాలయాల అభివృద్ధికి వారు తోడ్పాటు అందించినట్లు అవుతుందని గ్రంథాలయాల జిల్లా కార్యదర్శి ప్రకాష్ తెలిపారు. మండల కేంద్రమైన వెలుగోడులోని గ్రంథాలయాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.10 కోట్ల సెస్ నిధులు గ్రామ పంచాయతీలు బకాయి పడ్డారన్నారు. జిల్లాలో గ్రంథాలయాల కు 50 శాతం మేరకు లైబ్రేరిల ఖాళీలు ఉన్నాయని, కొన్ని వాటికి ఔట్ సోర్సింగ్ సిబ్బందితో గ్రంథాలయాలను నడుపుతున్నామన్నారు. జిల్లాలో 10 భవనాల నిర్మాణాలు జరుగు తున్నాయని చెప్పారు. ఇంకా 20 వరకు గ్రంథాలయాలు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయని వెల్లడించారు.ఈ కార్య క్రమంలో గ్రంథాలయ అధికారిణి సుమలత పాల్గొన్నారు.

నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దే బాధ్యత టీడీపీదే

విశాలాంధ్ర - నంద్యాల : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నంద్యాల టౌన్ 36వ వార్డు నుంచి వైసీపీ నాయకులు మారుతి, రఘు, చిట్టి, ప్రశాంత్, అశోక్, శ్రీనుతో పాటు 20 కుటుంబాలు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఫిరోజ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నంద్యాలలో అభివృద్ధి చేసింది ఏమీ లేదని, అసంపూర్తి రోడ్లకు శిలా ఫలకాలు వేసుకుని రిబ్బన్ కటింగ్ చేసుకునేది వైసీపీ ప్రభుత్వమన్నారు.ఐదేళ్లు పూర్తి కావస్తున్న నందమూరి నగర్ బ్రిడ్జి కూడా పూర్తి చేసుకోలేని అసమర్థపాలన ఈ వైసీపీ పాలనని ఆరోపించారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నంద్యాలను నందనవనంగా తీర్చి దిద్దు తామని, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

మహిళల సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: మహిళల సంక్షేమ అభివృదె ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ సువర్ణమ్మ, జేసిఎస్ మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ చేయూత నాలుగో విడత మేఘచెక్కును వారు మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 45సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతిఏటా రూ.18,750 లు చొప్పున మహిళల ఖాతాలో జమ చేస్తున్నారని వారు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్,ఏరియా కో-ఆర్డినేటర్ దేగలయ్య, ఈఓఆర్డి మధుమోహన్ చక్రవర్తి ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్రాభివృద్ధి సాధించాలంటే బాబుబాటలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకు అనుగుణంగా త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి ఓట్లేసి గెలిపిం చుకుంటేనే అది సాధ్యమవుతుందని ఆళ్లగడ యువనాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో బుధ వారం బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ గ్యారెంటీ పత్రాలు అందజేశారు. టీడీపీ, జనసేన ఉమ్మడిగా ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, లక్ష్మీరెడ్డి,రమణారెడ్డి,బ్రహ్మం, ఐటీడీపీ ఉపా ధ్యక్షురాలు శఖ్జరెడ్డి, సయ్యద్ షరీఫ్, సయ్యద్ రసూల్, సాయిరెడ్డి, సుబ్రహ్మణ్యం, డిఎం భాష, బాలుడు, హరిచంద్రారెడ్డి, ఓబయ్య, లక్ష్మిరెడ్డిలు పాల్గొన్నారు.

ఇరిగెల బ్రదర్స్ ఆధ్వర్యంలో జనసేన కార్యక్రమాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ జనసేన పార్టీ తాలూకా ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి మరియు ఇరిగెల సోదరుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు జనసేన వర్గాలు తెలిపాయి. ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, కార్యకర్తల సమావేశం అనంతరం రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే మధ్యాహ్నం భోజన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క జనసేన అభిమానులు, కార్యకర్తలు తప్పక హాజరుకావాలని వారు తెలిపారు.

బాధిత రైతుకు ఆర్థికసాయం

విశాలాంధ్ర- బనగానపల్లె: మండలం పరిధిలోని కైపా గ్రామంలోని తెలుగు మధుకి చెందిన 250 టిప్పులు జొన్న సొప్ప దగ్ధం అయ్యింది. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి రైతును కలిసి పరామర్శించి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, అక్బర్ బాషా, తెలుగు గోపాల్, బోయ నాగేంద్ర, తిమ్మరాజు పాల్గొన్నారు.

గాయపడిన వెంకటేశ్వర్లను పరామర్శించిన బీసీ

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణంలోని కొండపేట కాలనీకి చెందిన సుగమంచి వెంకటేశ్వర్లు(ఎలక్ట్రిషన్) గతవారం రోజుల కిందట బైక్ పై కింద పడి నంద్యాలలోని ఓప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స తీసుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా ఈ విషయం తెలుసుకున్న పట్టణ మాజీ సర్పంచ్ బి.సి. రాజారెడ్డి వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

వచ్చేది మన ప్రభుత్వమే -కేఈ శ్యాంబాబు

విశాలాంధ్ర-డోన్: సైకో పాలన ముగిసి మన ప్రభుత్వం వస్తుందని టీడీపీ పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈశ్యాంబాబు అన్నారు.బుధవారం కృష్ణగిరి మండల పరిధిలోని బి.బొంతిరాళ్ళ గ్రామంలో టీడీపీ కార్యకర్త చిన్న మాదన్న కుమారుడు అశోక్ పెళ్ళికి ఆయన హాజరయ్యారు. అనంతరం తెలుగు యువత మండల కార్యదర్శి రఫీ స్వగృహంలో ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ జగన్ పాలనతో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిపోయిందన్నారు.రాష్ట్రందివాలా తీసిన కంపెనీలకు తయారు చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కనపడటం లేదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఓటుతో వైసీపీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఆయన వెంట టీడీపీ నేతలు ఆలంకొండ నబి సాహెబ్, మర్రి శ్రీరాములు,రఫీ, లక్ష్మి నారాయణ,బొంతిరాళ్ల నాయకులు రఫీ, మస్తాన్, రషీద్, సోమశేఖర్ రెడ్డి, మాదన్న, మహేంద్ర, తిమ్మప్ప,కుంటి మాదన్న, నాగేంద్ర, నాగార్జున, హనుమన్న, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో జరిగే మరణాలపై సమగ్ర విచారణ చేయాలి- సీపీఐ

విశాలాంధ్ర -బేతంచెర్ల : పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో జరిగే మరణాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులైన డాక్టర్లపై తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ యన్నా ,సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, దస్తగిరి ,పట్టణ కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లాఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎల్లకృష్ణలు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో వారు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సజీవ నగర్‌కు చెందిన గర్భిణీ షాబానాకు పురిటీ నొప్పులు రావడంతో ప్రసవం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు సోమవారం రాత్రి రావడం జరిగిందన్నారు. మంగళవారం ఉదయం డాక్టర్ వచ్చిన తర్వాత గర్భిణీ మహిళా పట్ల నిర్లక్ష్యం వహించి సకాలంలో వైద్యం అందించక శిశువుకి ఆక్సిజన్ అందకపోవడంతో తొలి కాన్పు లోనే శిశువు మృతి చెందడం జరిగిందని బాధిత మహిళలు కన్నీటి పర్యంత్రమై రోధించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు .దివంగత శేషారెడ్డి ప్రజలకు నాణ్యమైన వైద్యం, మండల ప్రజలు ఎవరు మృతిచెందకూడదని ఆధునిక దర్శకునిగా సుదీర్ఘ ఆలోచనతో తన సొంత నిధులతో ప్రజలకు వైద్యశాల నిర్మిస్తే ప్రజాసేవ చేయడమే మా లక్ష్యమని ప్రకటించే ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను మరణశాలగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకవైపు మండలంలో రూ.2500 కోటతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెబుతున్న మంత్రి అధికారపార్టీ నేతలు వైద్యశాలలో పెరుగుతున్న మరణాలపై మాట్లాడకపోవడం దారుణమన్నారు.ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ల నిర్లక్ష్య కారణం చేత మరణాలు చాలా సర్వసాధారణమైపోయాయన్నారు. వైద్యశాలలో పని చేసే డాక్టర్లు చరణ్ రాజ్, సాగరిక, ప్రైవేటు వైద్యం పేరుతో క్లినిక్ ను ఓపెన్ చేసి రోగులను మరణాల పేరుతో భయభ్రాంతులకు గురిచేసి లక్షల రూపాయలను దండుకుంటున్నారని ఇవన్నీ అధికారుల దృష్టికి అనేకమార్లు తీసుకెళ్లినప్పటికీ అధికారుల్లో చలనం లేదంటే అధికార పార్టీ అండదండలు ఏమాత్రం ఉన్నాయోసామాన్య ప్రజానీకానికి అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, రాజ్యాంగబద్ధ స్వతంత్ర సంస్థలు స్పందించి శిశు మరణాలకు కారణమైన వారిపై సుమోటోగా కేసు నమోదు చేసి మండల ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యమును అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

జర్నలిస్టుల ఇళ్లస్థలాల విషయం సీఎం దృష్టికి తీసుకెళ్తా - ఎమ్మెల్యే కాటసాని

విశాలాంధ్ర-బనగానపల్లె: రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపు వేగవంతం చేసి ఇళ్లపట్టాలు అందచేయాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా నని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బనగానపల్లె ఏపీయూడబ్ల్యూజే ప్రింట్‌మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు రామదాసురెడ్డి, మండలశాఖ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి హరికృష్ణరెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యేకు ఇళ్ల పట్టాల గురించి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ హుస్సేన్ బాషకు వినతి పత్రం చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి జీవో జారీ చేయడం జరిగిందన్నారు. అయితే అధికారులు పట్టాల విషయంలో జాప్యం చేస్తున్నారని బనగానపల్లె ఏపీయుడబ్ల్యూజే నాయకులు తన దృష్టికి తెచ్చారని, ఈ విషయాన్ని 14న నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న సీఎం దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యేఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి హరికృష్ణారెడ్డి, గౌరవాధ్యక్షుడు రాజశేఖర్, గౌరవ సలహాదారు మదన్ మోహన్, భూపాల్‌యాదవ్, గుర్రాప్ప, ఉపాధ్యక్షులు జీవి సుబ్బయ్య, సాగర్, డి.మహబూబ్ బాష, సహాయ కార్యదర్శి జానకిరామ్, కోశాధికారి కిరణ్‌కుమార్, రమణ, వెంకటేశ్వరరెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే జగనన్న లక్ష్యం- ఎమ్మెల్యే గంగుల నాని

విశాలాంధ్ర-చాగలమర్రి : మహిళల అభ్యున్నతే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. బుధవారం చాగలమర్రి మండలంలోని 45 ఏళ్లు దాటిన మహిళలకు చేయూత పథకం కింద 2,831 మందికి గాను రూ.5.35 కోట్ల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రతి సంక్షేమ పథకాన్ని అక్కాచెల్లెళ్లకు వర్తించేలా ఐదేళ్లలో అమలు చేశారని ప్రశంసించారు. బహుశా భారత దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాలలో మహిళలకు ఇంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం గత తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు రైతులకు వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయలేదని ఆయన విమర్శించారు. జగనన్న ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడమే కాక ఇవ్వని హామీలను కూడా అమలు చేశారని కొనియాడారు. తమ ప్రభుత్వంలో మంచి జరిగి ఉంటేనే ఓట్లు వేయాలని జగనన్న ప్రతి బహిరంగ సభల్లో ప్రజలను కోరుతున్నారని ఆయన తెలిపారు . ఇలా కోరే దమ్ము ధైర్యం చంద్రబాబు నాయుడుకు ఉందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్ సంక్షేమ పథకాలు అమలు చేసి మరో శ్రీలంకగా మారుస్తున్నారని చంద్రబాబు గతంలో విమర్శించి,ఇప్పుడు తాను సంక్షేమ పథకాలు అమలు చేస్తానని వాగ్దానాలు చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ప్రజలు చంద్రబాబు మోస మాటలను నమ్మవద్దని కోరారు. టీడీపీ నాయకుల కల్లబొల్లి మాటలకు బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. గ్రామ సర్పంచ్ తులసమ్మ జ్యోతిని వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు- జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: ప్రభుత్వ కనీస మద్దతు ధరతో రైతుల నుండి జొన్నలను (మహీంద్రారకం) క్వింటాలు ధర 3,180లతో మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ కోటా కింద మహేంద్ర వెరైటీ సి-43 జొన్నలు ఈ క్రాప్, చేయించుకున్న రైతుల నుండి మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. జిల్లాలోని రైతులు ఎవరయితే పౌరసరఫరాలశాఖకు ఇప్పటి వరకు జొన్నలు అమ్మకాలు చేయలేదో వారు మాత్రమే మార్క్ ఫెడ్‌కి జొన్నలు విక్రయించేందుకు అర్హులన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిన్న, సన్న కారు రైతులకు ప్రయోజనం కలిగేలా గరిష్టంగా ఒక రైతుకు 5 ఎకరాల పరిమితిని విధించడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన గోనె సంచులు, రవాణా సౌకర్యం కూడా మార్క్‌ఫెడ్ వారే కల్పిస్తారన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితులలో గోనె సంచులు రైతులే తెచ్చుకున్న వాటిని తిరిగి గోనె సంచుల కాంట్రాక్టర్ నుండి తీసుకొని సెంటర్ ఇంచార్జి ద్వారా తిరిగి ఇచ్చేస్తామన్నారు. రైతులు సొంతవాహనాలు రవాణాకు ఉపయోగించిన వాటికి సంబందించి బాడుగ కూడా ట్రాన్స్ కాంట్రాక్టర్ నుండి రైతుకు తిరిగి చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు వారి సరుకును జల్లి పట్టి గోనెసంచులలో నింపి లారీలో లోడ్ చేసే వరకు అయ్యే హమాలీఖర్చు మాత్రమే రైతులు భరించాల్సి ఉంటుందన్నారు. జొన్నలు కొనుగోలు సమయంలో బయో మెట్రిక్ వేయుటకు రైతు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. ఈఅవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని త్వరితగతిన తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 22 వేల మెట్రిక్ టన్నుల జొన్నలు కనీస మద్దతు ధరతో పౌరసరాఫరాల సంస్థ కొనుగోలు చేసిందన్నారు. ప్రధానంగా గడివేముల, వెలుగోడు, పాములపాడు, నంద్యాల, సిరివెళ్ల, ఆళ్లగడ్డ, గోస్పాడు, బండి ఆత్మకూరు మండలాల రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధరతో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జెసి తెలిపారు. జిల్లాలో 14,850 మెట్రిక్ టన్నుల వరకు రైతులు విక్రయించేందుకు ముందుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతుల నుండి కొన్న సరుకులను ఎస్డబ్ల్యూసి, సిడబ్ల్యూసి, మార్క్ఫెడ్ గోడౌన్ లలో భద్రపరిచేందుకు అవకాశం ఉందని జెసి వివరించారు.

సీఎం పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-బనగానపల్లె: జిల్లాలో గురువారం (నేడు) జరగనున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. బుధవారం జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. రూట్‌మ్యాప్ పరిశీలించారు. ఈసమావేశంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

విశాలాంధ్ర-నంద్యాల: రాష్ట్రంతో పాటు దేశంలోని మహిళలు అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వర్ణ సుప్రవీణ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుప్రవీణ మాట్లాడుతూ గతంలో దేశంలోని మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతో పెద్దపీట వేయడంతోనే మహిళల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. జిల్లాలోని పాత, కొత్త కాంగ్రెస్ నాయకులను కలుపుకుంటూ 75 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి మహిళలంతా ఏకమై పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శైలజ, నంద్యాల మండల అధ్యక్షురాలు కటారి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో- బేటి పడావో-నటుడు మంచు మనోజ్

విశాలాంధ్ర - నంద్యాల : స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాలలో బుధవారం బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ నటుడు మంచుమనోజ్ హాజరయ్యారు.కళాశాల చైర్మన్ జి. రామకృష్ణారెడ్డి, కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి, కళాశాల ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరెడ్డి, ఐసిడియస్ అధికారులు జి.నాగసువర్చల, డా.ప్రసన్నలత, సీడీపీవో చంద్రకళ, తిరుపతిరావు, రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నటుడు మంచుమనోజ్ మాట్లాడుతూ అవగాహన ఉన్న సమాజంలో నేటికి ఆడపిల్లని రక్షించాల్సి వస్తుందని, ఎవరో వస్తారు ఎవరో కాపాడతారని కాకుండా మిమ్మల్ని మీరే కాపాడుకుంటూ రక్షించుకోవాలంటూ హితబోధ చేశారు. ఇతరులకు మీరు ధైర్యాన్నివ్వాలని, అలాగే అబ్బాయిలు కూడా మీఇంట్లో, మీచుట్టుపక్కల ఉన్న ప్రతిఅమ్మాయిని గౌరవిస్తూ వారిలో ధైర్యాన్ని ఇవ్వాలన్నారు. అమ్మాయిలు ఆదిపరాశక్తులు వారు తలుచుకుంటే ఏదైనా చేయగలరన్నారు.

కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసింది సీఎం

విశాలాంధ్ర - నందికొట్కూరు : స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం నందు బుధవారం పారిశుద్ధ్య కార్మికులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కమిషనర్ సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల జీతం రూ.21 వేలకు పెంచిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే ఇచ్చే పరిహారాన్ని రూ.30 లక్షలు. శాశ్వత అంగవైకల్యానికి రూ 20 లక్షలు, మామూలు అంగవైకల్యానికి రూ.10 లక్షలు ఇవ్వడంపై ఉన్న పారిశుధ్య కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సుకుర్ మియ్యా, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ లు చాంద్ భాష, అబ్దుల్ రవూఫ్, లాలు ప్రసాద్, జిల్లా ఎక్జిక్యూటివ్ సభ్యురాలు సులోచనమ్మ, వైసీపీ నాయకులు వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కెట్ రాజు, దేశెట్టి శ్రీనివాసులు, బోయ శేఖర్, పి.రమేష్ మున్సిపల్ కార్మికులు తదీతరులు పాల్గొన్నారు.

కళ్లబొల్లి మాటలు నమ్మకండి

విశాలాంధ్ర -రుద్రవరం : అభివృద్ధి చేస్తాం.. ఆదరించండి అంటూ కళ్లబొల్లి మాటలు చెప్పే నాయకులను నమ్మ కండని ఎమ్మెల్యే బిజెంద్రరెడ్డి, జల వన రుల శాఖ సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డిలు అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలోవైఎస్ఆర్ చేయూత నాలుగవ విడత కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రూ.4.81 కోట్ల మెగాచెక్కును మహిళలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో రానున్న ఎన్నికల సందర్భంగా ప్రజలకు మాయ మాటలు చెబుతూ మమ్మల్ని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని వస్తారంటూ రాజకీయ పార్టీ నాయకులను ఎప్పటికీ నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో పుట్టా లమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, జెడ్పిటిసి మాధవి, సర్పంచు విజయలక్ష్మి, నాయకులు తిమ్మయ్య, ప్రసాదరెడ్డి, జాకీర్, ఎంపీడీవో రామచంద్ర, ఏపీఎం కల్పలతాదేవి, వెలుగుసిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

అయ్యలూరులో టీడీపీ ముఖ్యుల సమావేశం

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : నంద్యాల మండల పరిధిలోని అయ్యలూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి నంద్యాల ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలు, శంఖారావం కిట్ల పంపిణీ ఎలా జరుగుతుందని తెలుసుకున్నారు. అలాగే టిడిపి గెలుపులో అయ్యలూరు గ్రామం లో మెజారిటీ తీసుకురావాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలని ఇంటింటికి చేరే విధంగా చూసుకోవాలన్నారు. బీసీ డిక్లరేషన్‌ని ప్రజలకు వివరించాలని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా ఓటు పై వారికి అవగాహన కల్పించాలని తెలియజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 14, మార్చి 2024

కసాయి తండ్రి కర్కశత్వం

- కన్న కూతురిని కొడవలితో గొంతు కోసిన వైనం
- మూగబోయిన జంపాపురం గ్రామం

విశాలాంధ్ర-కోసిగి : కన్నా కూతురిని కిరాతకంగా గడ్డి కోసే కొడవలితో గొంతు కోసి హత్య చేసిన కసాయి తండ్రి ఘటనతో మండలం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో ఈ సంఘటన బుధవారం జరిగింది. స్థానికులు, గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దానియేలు, సాలమ్మ దంపతుల కుమార్తె అయిన ఆశీర్వదమ్మను కర్ణాటక రాష్ట్రం హెూస్పేట్ జిల్లా ,కమలాపురం గ్రామా నికి చెందిన శాంతరాజ్ అనే వ్యక్తితో గత నాలుగు సంవత్స రాల క్రితం వివాహం చేశారు. వివాహం జరిగిన వ్పటి నుంచి తరచూ భార్యాభర్తలు గొడవ పడే వారిని భర్త తరచూ వేధించడం అనుమానంతో చూడటం ఎక్కువ అయ్యేసరికి ఆశీర్వదమ్మ తన పుట్టింటికి రావడం జరిగింది. ఇక్కడే పుట్టింట్లోనే గత మూడు నెలల నుంచి జీవనం సాగిస్తున్నారు. అయితే ఈ మూడు నెలల కాలంలో తరచూ గొడవలు పడటం , అనుమానం పెంచుకొని అనాలోచిత ఆలోచనతో శాంతరాజు తన కన్నా కూతురు అయిన సన్నకి. వర్షిణి (2) ను అతి కిరాగతాకంగా గడ్డి కోసే కొడవలితో హత్య చేశాడు. అభం శుభం తెలియని చిన్న పాపను చంపడంతో ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కన్న కూతురు చనిపోవడంతో మృత దేహంపై తల్లి రోధిస్తున్న సన్నివేశాలు చూపరులకు కంటతడి పెట్టించాయి. గ్రామస్తులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. నిందితున్ని పోలీసులు అదుపులో తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు కోసిగి సీఐ ప్రసాద్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఈ నెల14న ఢిల్లీలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి

దేవనకొండ - విశాలాంధ్ర : తక్షణమే కార్మికుల, రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14వ తేదీన ఢిల్లీలో జరుగుతున్న మహా ప్రదర్శనకు సంఘీభావంగా ఈనెల 14వ తేదీన కర్నూలు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహించాలని రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. అందులో భాగంగా మండల కేంద్రమైన దేవనకొండ నందు బుధవారం ఉమ్మడి రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేసిన వారిలో ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై. కండప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యూసుఫ్, ఏఐటీయుసీ మండల నాయకులు వీర స్వామి, ఉమ్మడి కార్మిక సంఘాల నాయకులు మహాదేవ, హనుమప్ప, బాష, రామంజి, రంగస్వామి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక చట్టాలు కార్మిక రంగానికి పూర్తిగా నష్టం చేస్తున్నాయన్నారు గతంలో ఉన్న కార్మిక చట్టాలను కొనసాగించాలని, రైతులు పండించిన వంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధత చేయాలన్నారు 2022న విద్యుత్ సవరణ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేసే విధానాన్ని మానుకోని రైతుల రుణ మాఫీ చేసి 26000 కనీస వేతనం ఉండాలి వ్యవసాయ పంపు సేట్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలనే ఆలోచనను మానుకోని కార్మికుల హక్కులను కాపాడాలి తదితర డిమాండ్లను పరిష్కరించాలని దేశవ్యాప్తంగా కార్మికుల రైతుల ఉద్యమం కొనసాగుతున్నది. ఢిల్లీ చుట్టుపక్కల లక్షలాది మంది రైతులతో ఉద్యమం జరుగుతున్నది. ఈ ఉద్యమానికి సంఘీభావంగా ఈనెల 14వ తేదీన రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలను అన్ని మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చాయి. నరేంద్ర మోడీ రైతులు, కార్మికుల ఎడల రాక్షసుడు లాగా వ్యవహరిస్తున్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనలో ప్రత్యక్షంగా పాల్గొని సంఘీభావం తెలియచేయాలని తెలియజేశారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటు న్నట్లు గ్రామ సర్పంచ్ మూలింటి లక్ష్మి, వైసీపీ నేతలు మూకిరెడ్డి నాగరాజు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో కొత్తగా వేయించిన బోరుకు మెకానిక్ పొలయ్యచే పైపులు దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. గ్రామ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనయే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు.

పిల్లలకు ఉప్పులోపించకుండా చూడండి

విశాలాంధ్ర - హెూళగుంద : మండలంలోని పిల్లలం దరికీ ఉప్పులోపించకుండా చూడాలని మండల ప్రాథ మిక వైద్యాధికారి డాక్టర్ బిందు మాధవి కోరారు కోకిల తోట హైస్కూల్లో బుధవారం విద్యార్థులకు ఉప్పు, మూత్రా వైద్య పరీక్షలు చేశారు జాతీయ ఉప్పు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారీ డాక్టర్ బిందు మాధవి నిర్వహించారు త్రాగించాలని పోషక పదార్థాలు ఎక్కువ మోతాదులో ఇవ్వాలని కోరారు. పిల్లలకు అయోడిన్ లోపం ఇస్తే వైద్యాధికారులను సంప్రదించాలని కోరారు. పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ఏఎన్ఎం ఈరమ్మ ఆశా వర్కర్లు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం - రూరల్ సీఐ

విశాలాంధ్ర- తుగ్గలి : ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు పత్తికొండ రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం తుగ్గలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎద్దులదొడ్డి, పెండెకల్, ఆర్.ఎస్ పెండెకల్, రాంపల్లి, బొందిమడుగుల,మారెళ్ల, ముక్కెళ్ల గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహిస్తున్నామని తెలిపారు

మంత్రాలయం అసెంబ్లీ సీటు పురుషోత్తం రెడ్డికే ఇవ్వాలి

విశాలాంధ్ర - కోసిగి : మంత్రాలయం అసెంబ్లీ సీటు బిజెపి పార్టీ తరపున హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తం రెడ్డి కేటాయించాలని మండల బిజెపి అధ్యక్షులు రాముడు ఏకగ్రీవ తీర్మానం చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి, టిడిపి, జనసేన పార్టీల పొత్తులో భాగంగా మంత్రాలయం అసెంబ్లీ సీటు బిజెపి పార్టీకే కేటాయించి పురుషోత్తం రెడ్డి ని అభ్యర్థిగా ప్రకటించాలన్నారు. ఆదోని డివిజన్ పరిధిలో బిజెపి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఆదోని డివిజన్ పరిధిలో ప్రతి గ్రామాన బిజెపి జెండా ఎగురవేసిన ఘనత పురుషోత్తం రెడ్డికే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మారెన్న, కడిదొడ్డి, ఈరమ్మ, బసప్ప, తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కర్నూలు నగర సమీపంలోని జగన్నాథ గట్టుపై ఈనెల 14 వ తేదీన జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా హెలిపాడ్, సభాస్థలి వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, డీఐజీ సి హెచ్ విజయా రావు ,ఎస్పీ కృష్ణ కాంత్ పరిశీలించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అత్యంత పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ , డీఐజీ లు ఎస్ పి సూచించారు.హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రిని కలవడానికి వచ్చే ప్రముఖుల ను ఒక పద్ధతి ప్రకారం తీసుకొని పోయే ఏర్పాటు ఉండాలని సూచించారు. రోప్ పార్టీ చాలా చురుగ్గా వ్యవహరించాలని సూచించారు.ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారుల సూచనల మేరకు ప్రాంగణం మొత్తం బారి కేడింగ్ లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం భూమి పూజ కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, డీఐజీ, ఎస్పి అధికారులను కోరారు. ఈ పర్యటనలో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయరాం రెడ్డి , సీఎం సెక్యూరిటీ అధికారి విశ్వనాథం, డి.ఎస్.పి విజయ్ శేఖర్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్, కల్లూరు తహశీల్దార్ మునివేలు, విద్యుత్ శాఖ డీఈ సుబ్బన్న సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

విశాలాంధ్ర - జిల్లా పరిషత్, కర్నూలు : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారని కర్నూల్ జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఐపియస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణ కాంత్ తెలిపారు. జిల్లాలోని కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ సబ్ డివిజన్‌లలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయిధ బలగాలైన సశస్త్ర సీమా బల్ సిబ్బందితో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు.

ఏడాది పాడవునా తగ్గింపు ధరలు

కుటుంబ సభ్యులతో రండి, ఫ్యాషన్‌ని జయిద్దాం

: జీవీ మాల్ సొంతం ప్రారంభోత్సవానికి హాజరైన సినీ తార కుమారి సంయుక్త మీనన్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఏడాది పాడవునా తగ్గింపు ధరలు.. కుటుంబ సభ్యులతో రండి-ఫ్యాషన్ ని జయిద్దాం.. అంటూ ఇప్పుడు జీవీ మాల్ మన కర్నూలులో ప్రారంభమైందంటూ జి.ఉమా మహేశ్వరరావు నగరవాసులకు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని వెంకటేష్ థియేటర్ ఎదురుగా జీవి మాల్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీతార సంయుక్త మీనన్, నగర మేయర్ బివై రామయ్య, డిప్యూటీ మేయర్ రేణుక, కార్పొరేటర్ క్రాంతి కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా ఒకే గొడుగు కింద అందరి అభిరుచులకు అనుగుణంగా ఊహించని ధరలతో నాణ్యత ప్రమాణాలు.. వారి హుందాతనాన్ని ప్రతి బింబించేలా సరికొత్త వస్త్ర ప్రపంచాన్ని అందిస్తున్న ఏకైక మాల్ మన జీవి మాల్ అని వారు పునరుద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటుగా కర్ణాటక, కర్నూలు మాల్ తో కలిపి 13 అతి పెద్ద స్టోర్లను జీవి మాల్ సొంతమన్నారు. దినదినాభి వృద్ధి సాధిస్తున్న కర్నూలు నగరంతోపాటు జీవి మాల్ భవిష్యత్తులో మరిన్ని విస్తరిస్తున్న నగరాల్లో అడుగు పెట్టాలని వారు ఆకాంక్షించారు. అంతకు ముందు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వస్త్ర ప్రియుల అభిరు చులకు అనుగుణంగా అనునిత్యం సరికొత్త వస్త్రాలు అందిం చడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సినీ తార మాట్లాడుతూ తాను మొట్ట మొదటి సారిగా కర్నూలు వచ్చానని, తనకు ఇక్కడ ప్రీతిక రమైన అంశం ఏమైనా ఉందంటే ఆహార విషయమని తెలిపారు.

విద్యారంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత వైసీపీదే

విశాలాంధ్ర - కోడుమూరు : విద్యారంగంలో నాడు-నేడు ద్వారా పాఠశాలలను మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వానికి దక్కిందని కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ కోడుమూరు వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ లు అన్నారు. బుధవారం మండలంలోని వులకుర్తి గ్రామములో సుమారు 2.7కోట్లతో హైస్కూల్లో నూతనంగా నిర్మించిన 18అదనపు తరగతి గదులను కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా స్కూల్స్ అభివృద్ధి చేసి రూపు లేఖలే మార్చిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కిందన్నారు.గతంలో మాజీ సీఎం చంద్రబాబు హయంలో స్కూల్లో విద్యార్థులు తాగునీటి సమస్యతో సతమత మయ్యేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రఘునాథరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రమేష్ నాయుడు, గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, గూడూరు జెడ్పీటీసీ మౌలాలి, ఎంఎ టీసీ ఇంద్రావతి,సత్య రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు,శ్రీనాథరెడ్డి, సుధాకరరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, అక్కిరెడ్డి, కోడుమూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మిరప పంట అమ్మడానికి వెళ్లి జైలుకి వెళ్లారు

విశాలాంధ్ర - హెూళగుంద : మండలంలోని హెబ్బటం గ్రామానికి చెందిన మిరప పండించిన రైతులు కర్ణాటక రాష్ట్రంలోని బ్యాడిగి మిరప మార్కెట్‌కు మిరప పంటను అమ్మ డానికి ఊరు నుండి శనివారం బయలుదేరి వెళ్లారు బ్యాడికి న్నామని సోమవారం మిరపకాయ మార్కెట్ ప్రారంభమైందని వ్యాపార లావాదేవీలు జరిగాయని అంతలోనే గలాటా ఘర్షణలు జరగడంతో తీవ్ర ఇబ్బంది పడ్డామని రైతులు బుధవారం తెలిపారు. బ్యాడిగి ఘర్షణలో తమకు ఎలాంటి సంబంధం లేక పోయినప్పటికీ కర్ణాటక పోలీసులు 6 మంది రైతులను తెల్లవారుజామున ఒకటిన్నర గంటలకు తాము ఊరికి ప్రయాణమై వస్తుండగా అరెస్టు చేసి ధార్వాడ జైలుకు పంపించారని మాజీ సర్పంచ్ అయ్యాలప్ప, రైతు కురువ రాఘవేంద్ర పేర్కొన్నారు. మిరప పంటను వండించడానికి లక్షలాది రూపాయలు అప్పులు చేసి ఎంతో శ్రమ వహించి కష్టపడి పండించిన పంటను అమ్మడానికి భ్యా డిగి మార్కెట్కు తలించితే కర్ణాటక పోలీసులు నిర్దాక్షిణ్యంగ నాలుగు కేసులు పెట్టారని అలాగే జైలుకు తరలించారని గ్రామస్తులు ఆరోపించారు. హావేరి జిల్లా పోలీసులు కలిస్తే ఎలాంటి సమాధానం ఇవ్వకుండా దాట చేస్తున్నారని జైల్లో ఉన్న వారిని విడిపించుకోవడానికి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోండని సమాధానం ఇస్తున్నారని రైతులు ఆరోపించారు. కర్ణాటక పోలీసులు ఘర్షణలో ఇరికించి కేసులు నమోదు చేసి జైలుకు వంపించడం సూచనయంగా ఉన్నదని ఆవేదన చెందారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి - జేసీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని పాణ్యం నియోజకవర్గ ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు.బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులతో జేసీ నారపురెడ్డి మౌర్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు అటువంటి పోలింగ్ కేంద్రాలకు పోలీసు వారిచే కూడా భద్రతా కల్పించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రం ఏర్పాటులో ముఖ్యంగా ఓటర్లకు అనుకూలంగా ఉండే విధంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న తమ దృష్టికి తీసుకొని వస్తే అందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం రాజకీయ పార్టీ ప్రతినిధులు పలు పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి లేవనెత్తిన అంశాలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు.ఈ సమావేశంలో పాణ్యం మాజీ శాసనసభ్యులు గౌరిచరిత, బిఎస్పీ పార్టీ ప్రతినిధి చిరంజీవి, టీడీపీ ప్రతినిధి ఆర్. యశ్వంత్ రెడ్డి, బిజెపి, సిపిఎం పార్టీ ప్రతినిధులు, కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి అవసరాలకు మెటీరియల్ సిద్ధం చేసుకోండి

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లా పరిషత్ మంచినీటి పథకాలు పొడిగింపునకు ప్రతిపాదనలు గ్రామాల్లో నీటి అవసరాలకు మెటీరి యల్ను సిద్ధం చేసుకోవాలని ఎన్నిసి నోడల్ అధికారి జడ్పీ సీఈవో జి నాసారెడ్డి అన్నారు. జిల్లాలో రహ దారుల నిర్మాణాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని జెడ్పిటిసి సభ్యులు కోరారు. వేసవిలో తాగునీటి సమస్య పరిష్క రించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుదవారం స్థానిక జిల్లా పరిషత్ మినీ సమావేశ భవనం నందు కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశం జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ దిల్షాద్ ముజఫర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటి నుంచి ఏడు స్థాయి సంఘాల సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో కర్నూల్ నుంచి గార్గేయపురం హైవే రోడ్డు నిర్మాణ పనులు నత్త నడకన జరుగుతున్నాయని వాటిని వేగ వంతం చేసేందుకు కృషి చేయాలనీ, రహదారుల నిర్మాణాలపై దృష్టి సారించాలని జూపాడుబంగ్లా జడ్పీ టిసి, మిడ్తూర్ జడ్పిటిసి సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తు న్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామ గిడ్డయ్య తెలిపారు.జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశంలో అధికారుల నివేదికలు ప్రస్తావించారు. ఐదవ జడ్పీ స్థాయి చైర్ పర్సన్ పి దివ్య, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి నాసరరెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి పార్టీల అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం - రేఖాగౌడ్

విశాలాంధ్ర-గోనెగండ్ల : ఎమ్మిగనూరు నియోజక వర్గంలో ఉమ్మడి పార్టీలైన జనసేన టిడిపి బిజెపి పార్టీలు కలిసి బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసమే పనిచేద్దామని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజక వర్గం ఇంఛార్జి రేఖాగౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు, బుధవారం రోజు కార్యకర్తల ఆహ్వానం మేరకు పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న రేఖాగౌడ్ గొనెగండ్ల మండల పరిధిలోని కులుమాల గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేఖ ఓటు చిలకుడదనే ఏకైక లక్ష్యంతో మూడు పార్టీలు ఉమ్మడిగా కలిసి పొత్తులో భాగంగా ఎవరికి సీటు కేటాయించిన ఉమ్మడి జెండా అభ్యర్థి గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని తెలిపారు, నియోజక వర్గంలో ఉమ్మడి పార్టీలు బలపరిచిన అభ్యర్థి గెలుపును ఆపలేరని, అధికార పార్టీకి ఇంటికే పరిమితం చేసేలా సంఘటితంగా యుద్ధం చేద్దామన్నారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ జోన్ నాయకులు పవన్ కుమార్, నియోజక వర్గ నాయకులు గానిగ బాష, కర్ణం రవి, షబ్బీర్, మండల నాయకులు మునిస్వామి, మాలిక్, రామంజినేయులు, భాస్కర్, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాకు సంబంధించిన ఫార్మ్లు త్వరితగతిన పరిష్కరించండి - జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఓటర్ల జాబితాకు సంబంధించిన ఫార్మ్లు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఫార్మ్లు డిస్పోజల్, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ, జర్నలిస్ట్ హౌసింగ్ స్కీమ్ అంశాలపై మండల స్పెషల్ ఆఫీసర్లు , మునిసిపల్ కమిషనర్ లు,తహశీల్దార్లు, ఎంపిడిఓలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిన్న 860 ఫార్మ్లు డిస్పోస్ చేయడం జరిగిందని, మరల కొత్తగా నిన్న 1000 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. 7 రోజులకు మించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు 2300 ఉన్నాయని అందులో కర్నూలులో 727, ఆదోని లో 445, పాణ్యం 150, కొడుమూరు 150, ఎమ్మిగనూరు 127, ఆలూరు149 ఉన్నాయని, వీటిని జాప్యం లేకుండా డిస్పోస్ చేయాలని రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కి సంబంధించి నిన్న యాప్ డౌన్లోడ్ చేయించడంలో ఆలూరు, చిప్పగిరి, గూడూరు అర్బన్, హాలహర్వి, కోడుమూరు, నందవరం మండలాలు జీరో పురోగతి నమోదు చేశారని సంబంధిత మండలాలు ఎంపీడీవోలకు షోకాజ్ నోటీస్ లు జారీచేయాలని జిల్లా పరిషత్ సీఈఓను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నారప రెడ్డి మౌర్య, మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళ, బుధవారాలు ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి హెచ్ జి వెంకటేశ్ పాలక మండలి చైర్మన్ నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు హుండీ ద్వారా రూ.1,70,77,306లు, 11 ఫారిన్ కరెన్సీలు, 36 గ్రాముల 500 మిల్లి గ్రాములు బంగారం, 27 కేజీల 740 గ్రాముల వెండి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తాదులు విరాళాలు ఇచ్చువారు కార్యాలయంలో తగిన రసీదును పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వస్తాన పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, రామ్మోహన్, భ్రమరాంబ సేవా సమితి వారు, పాలకమండి సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 1020మంది గైర్హాజరయ్యారు

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు ఆర్ఐఓ గురవయ్య శెట్టి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా 21726మందికి గాను 20706 మంది హాజరయ్యారని 1020 మంది గైర్హాజరయ్యారు ఆయన తెలిపారు. జిల్లాలో ఎవరన్నా పరీక్షలకు మాస్ కాఫీ పాల్పడితే ఉపేక్షించేది లేదని అటువంటి వారిపైన కఠినమైన తప్పని వారి హెచ్చరించారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ఒక నిమిషం ఆలస్యమైన అనుమతించబడదని వారు తెలిపారు.

వైసీపీ అండంగా ఉంటుంది

విశాలాంధ్ర-హెూలగుంద : వైసీపీ అండంగా ఉంటుందని ఆలూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ బి.విరుపాక్షి పేర్కొన్నారు. పెద్దగోనెహాల్లో బుధ వారం బీజేపీ నాయకుడు ప్రేమవర్ధన్‌రెడ్డిని పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. భవిష్యత్తు ఎంతో బాగుంటుందన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ షఫీ ఉల్లా, నాయకులు జిల్లా జెసిఎస్ కన్వీనర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, మదీనాభాష, రంగస్వామి ప్రహల్లాద రెడ్డి, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల పరిధిలోని చెరుకులపాడులో రూ.40 లక్షల ఎంపి నిధులతో కమ్యూనిటీ హాలును సర్పంచు బోయ రాములమ్మ, వైస్ ఎంపీపీ రాజేశ్వరిలతో కలిసి ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ స్వ గ్రామమైన చెరుకులపాడులో ప్రతిఒక్కరికి, పేదలకు, ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు మంచి కమ్యూనిటీ హాలు నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ ,కంగాటి వెంకట రామిరెడ్డి, పంచాయితీరాజ్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దివ్యాంగ మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : అసోసియేషన్ ఆఫ్ అలియన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ గ్రేటర్ కర్నూల్ క్లబ్, నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వృత్తి విద్యల శిక్షణ కార్యక్రమంలో భాగంగా కనీస విద్యార్హత పదవ తరగతి కలిగిన దివ్యాంగ మహిళలకు సర్టిఫికెట్ కోర్స్ ఇన్ కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేషన్ కోర్సులో రెండు నెలల కాల పరిమితితో ఉచిత శిక్షణను ఇవ్వనున్నట్లు అసోసియేషన్ ఆఫ్ అలియన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ కౌన్సిల్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు తమ ఆధార్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దివ్యాంగ గుర్తింపు సర్టిఫికెట్లతో వెంకటరమణ కాలనీ మొదటి లైన్‌లో ఉన్న నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ఉన్నంత విద్యలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బోర్డు ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బీసీడీ ఈ కార్యక్రమం గురించి ఈనెల 15వ తేదీన శుక్రవారం నాడు రాయలసీమ యూనివర్సిటీలో అవగాహన కార్యక్రమంతో పాటు టర్నింగ్ ఇంప్రూమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ నాగుల అంకన్న బుధవారం ఒక ప్రకటన తెలిపారు. రాయలసీమ విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలలో అమలు అవుతున్న ఈ కార్యక్రమం గురించి కళాశాల ప్రిన్సిపాల్ బీసీ డీఈ కాలేజీ కోఆర్డినేటర్లకు, విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.సుధీర్ ప్రేమ్ కుమార్, రెక్టర్ ఆచార్య ఎన్‌టికె నాయక్, రిజిస్టర్ డాక్టర్ ఎస్ అంకన్న, సీడీసీడీఎస్ ఆచార్య సివి కృష్ణారెడ్డి, హాజరవుతారన్నారు. రాష్ట్ర ఉన్నంత విద్యా మండలి బిసిడిఈ కార్యదర్శి మరియు ముఖ్య కార్య నిర్వాణ అధికారి ఆచార్య ఎం ఎల్ ఎస్ దేవకుమార్, ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. వీరితో పాటు యూఎస్ కన్సల్ట్ వి స్వాతిదేవ్, శిక్షణ ఫౌండేషన్ ఆపరేషన్ మేనేజర్ అప్పారావు, హాజరవుతున్నారు. రాయలసీమ యూనివర్సిటీ ఎసిడిఈ కోఆర్డినేటర్ డాక్టర్ ఇ.రాజశేఖర్ ఈ కార్యక్రమానికి సమయం చేస్తారన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు భరోసా

విశాలాంధ్ర - వెల్దుర్తి : పత్తికొండ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కేఈ. శ్యాంబాబు ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షుడు టి.బలరాంగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం 3,4వ వార్డులలో శంఖారావం, సూపర్, సిక్సు థకాలతో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి నాయకులు బొమ్మన రమాకాంత్ రెడ్డి, కర్నూలుపార్లమెంట్ ఎస్సి సెల్ ప్రతినిధి వీరభద్రుడు, ఎర్రబజారు, గోపాల్ గౌడ్, ముస్లిం మైనార్టీ ఉస్మాన్ భాష, ముల్ల బషీర్, రాఘవేంద్ర గౌడ్, మెకానిక్నారాయణ, మోష, బాలరాజు, రాజరమేష్, ఐటీడిపి కన్వీనర్ సూరి,విక్రమ్, ఆటో యూనియన్ మధు, బాలరాజు, కృష్ణప్రసాద్, మహేష్, చరణ్ పాల్గొన్నారు.

బైక్ జాత విజయవంతం కావాలి

విశాలాంధ్ర - హెూళగుంద : రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ కొనసాగాలంటూ శ్రీకాకుళం జిల్లాకు చెందినసన్యాసి ఇంగళదహాలకు చేరుకుంది. బైక్ జాతను ఆలూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్ బి.విరుపాక్షి బుధవారం బైకు జాతను ప్రారంభించి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అధికారం చేపట్టాలని కోరారు. బైక్ జాత విజయవంతం కావాలని కోరారు. బైక్ జాత నిర్వాహకుడు సన్యాసి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా నుండి రాష్ట్ర వ్యాప్తంగా బైక్ జాత నిర్వహి స్తానని ఇప్పటికే 60 నియోజకవర్గాల్లో పర్య టించి 1200 కిలోమీటర్లు తిరిగానని అన్నారు. బైక్ జాత నిర్వాహకుడు సన్యాసికి ఆలూరు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ బి విరుపాక్షి రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. వైకాపా నాయకులు బి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మరిన్ని వార్తలు E-PAPERలో

వైఎస్ఆర్ చేయూత విడత చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్‌లో క్రాంతిపథకం పట్టణ పేదరిక నిర్మూలనసంస్థ (మెప్మా) అధ్వర్యంలో నియోజకవర్గంలోని 45 -60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న అర్హులైన ప్రతి ఎస్సి ఎస్టీ బిసి, మైనారిటీ అక్క చెల్లమ్మలకు వర్తింపుగా ప్రతి సంవత్సరం రూ.18.750 చొప్పున ఇప్పటివరకు 4 సంవత్సరాలకు గాను రూ.75 వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అదే విధంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో 8,390 మంది లబ్ధిదారులకు రూ1573.13 లక్షలు, నంద్యాల మండల పరిధిలో 3.660 మంది లబ్ధిదారులకు రూ.686.25 లక్షలు, గోస్పాడు మండల పరిధిలోని 2.258 మంది లబ్ధిదారులకు రూ 423.328 లక్షలు చెక్కులను ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాష, మార్కెట్ చైర్మన్ పిపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ఎంపీపి శెట్టి ప్రభాకర్, కౌన్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

టీజీపీలోని టైం స్కేల్ వర్కర్స్‌ని రెగ్యులర్ చేయాలి - ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్‌బాబు

విశాలాంధ్ర- వెలుగోడు : జలవనరుల శాఖలో ముఖ్య భాగమైన తెలుగు గంగ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న టైం స్కేల్ సిబ్బంది దాదాపు 300 మంది గత 35 సంవత్సరాలుగా రెగ్యులర్ కోసం ఎదురుచూస్తున్నారని , ప్రభుత్వాలు మారిన వీరి జీవితాలు మారలేదని , వారిని ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ చేయకపోవడం వల్ల అన్ని రకాల వసతులు వారు కోల్పోతున్నారని , తక్షణమే నంద్యాల జిల్లాకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి ఈ విషయంపై ప్రకటన చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.బుధవారం స్థానిక తెలుగు గంగ ప్రాజెక్టు కార్యాలయంలో వెలుగోడు యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా నాయకులు గద్దం జయరాజు, ప్రతాప్ లతో కలిసి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు సిబ్బందిని , రెగ్యులర్ చేసిందని అయితే 35 సంవత్సరాలుగా జల వనరుల శాఖలో తెలుగు గంగ ప్రాజెక్టు పరిధిలో రైతులకు అందుబాటులో ఉంటూ నిరంతరం పనిచేస్తున్న టైమ్ స్కేల్ వర్కర్స్ సమస్యలను పట్టించుకోకపోవడం తగదన్నారు.. రెగ్యులర్ చేయకపోవడం వల్ల ఇప్పటికే అనేకమంది రిటైర్ అయ్యి, మరణించి పెన్షన్ సౌకర్యం , గ్రాడ్యుటి , పిఎఫ్ ఈఎస్ఐ ఎలాంటి సౌకర్యాలు లేకుండా అనాధలుగా ఉద్యోగాలు ఊడిపోతే ఏం చేయలేని పరిస్థితిలో మిగిలిపోయారన్నారు..పక్క రాష్ట్రంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం జల వనరుల శాఖలో టైం స్కేలు సిబ్బంది గా పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేసిందని , గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వీరిని టైమ్స్ స్కెల్ వర్కర్స్ గా గుర్తించి వేతనాలు పెంపుదల చేశారని అప్పటినుండి వీరికి ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు.. ఈ ప్రభుత్వం లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన జల వరుల శాఖలో పనిచేస్తున్న అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తూ పట్టించుకోలేదన్నారు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి మా పై దయవుంచి టిజిపి ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న టైమ్ స్కేల్ సిబ్బందిని రెగ్యులర్ చేసి వేతనాలు పెంపుదల చేసి గ్రాడ్యుటి పెన్షన్ కుటుంబంలో మరొకరికి ఉపాధి,పిఎఫ్ ఈ ఎస్ ఐ సౌకర్యం ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలు వీరికి అమలు చేసే విధంగా న్యాయం చేయాలని వారు కోరారు..రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే 62 సంవత్సరాల వయోపరిమితిని వీరికి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వీరి సమస్యలపై భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

బాధిత కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర-ఊపాడుబంగ్లా : మండలంలోని తంగడంచలో నల్లబోతుల రవణమ్మ శని వారం గుండెపోటుతో మృతి చెందారు. నల్లబోతుల రవణమ్మ మృతి చెందిన విషయాన్ని వైసీపీ గ్రామ నాయకులు ఈదుల కర్ణాకర్‌రెడ్డి ,దినేష్ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి తెలియజేయగా వెంటనే బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి వైసీపీ ఎల్లప్పుడు ఆ కుటుంబానికి అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు వారు భరోసానిచ్చారు. రవణమ్మ కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచు ఈశ్వర్‌రెడ్డి, నాయకులు ,శ్రీనివాసులు, సురేష్, హుస్సేన్ భాష ,వెంకటేశ్వర రెడ్డి, లింగస్వామి, తిమ్మన్న,శేషన్న, మద్దిలేటి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీ సెలూన్ ప్రారంభం

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాలలో నేచరల్ బ్యూటీ సెలూన్‌ను ఎమ్మెల్యే శిల్పా, శాంతిరాం విద్యాసంస్థల చైర్మన్ మిద్దె శాంతి రాముడు లు ప్రారంభించారు. నంద్యాల పట్టణం పద్మావతి నగర్‌లో ప్రారంభించిన ఈ బ్యూటీ సెలూన్ 758వ బ్రాంచి అని, నంద్యాలలో మెట్రో పాలిటన్ సిటీలకు దీటుగా ఇటువంటి పట్టణ ప్రాంతాలతో నూతనంగా ఆధునికపోకడలతో ఇటువంటి సెలూన్‌లను నిర్వహించడం అభినందనీయమని, పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సెలూన్ లో ప్రత్యేకంగా హైడ్రో ఫేసియల్, మార్చి ఆఖరు వరకు 25 శాతం డిస్కౌంట్ తో అన్ని రకాలబ్యూటీ సేవలు చేయనున్నట్లు నిర్వాహకులు విజయ్ కృష్ణ, జస్వంత్, భవ్యలు తెలిపారు. దేశవ్యాప్తంగా నేచరల్ బ్యూటీ సెలూన్ లున్నాయని, నంద్యాల అన్ని హంగులతో, మహిళలకు, పురుషులకు ప్రతేక గదులతో పాటు అనుభవమయిన బ్యూటిషియన్ నిర్వహణలో నిర్వహించడం జరుగుతుందని, కావున నంద్యాల, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాధారణ, మధ్యతరగతి ప్రజలకు కూడా అందుబాటు ధరల్లో ఉంచామన్నారు.

రూ.18 లక్షలతో విద్యుత్ కెపాసిటర్ బ్యాంకు ఏర్పాటు

విశాలాంధ్ర-రుద్రవరం: మండల పరిధిలోని చిన్న కంబలూరు మెట్ట సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో దాదాపు 18 లక్షలతో నూతన విద్యుత్ కెపాసిటర్ బ్యాంకును ఏర్పాటు చేయడం జరిగిందని ఏ డి.రవికాంత్‌చౌదరి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చిన్న కంబలూరు గ్రామ వ్యవసాయ రైతులు గతంలో లో ఓల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతుండడంతో లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా వ్యవసాయ రైతుల కోసం 18 లక్షల నిధులతో నూతన విద్యుత్ కెపాసిటర్ బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఈ రాఘవేంద్ర రెడ్డి విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

వైసీపీని వీడి సైకిల్ చెంతకు 80 కుటుంబాలు

విశాలాంధ్ర - బనగానపల్లె: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బివి పక్కిరా రెడ్డి ఆధ్వర్యంలో అవుకు మండలం, చెర్లోపల్లి గ్రామానికి చెందిన యనమల నారప రెడ్డి, కుంచెపు రామచంద్రుడు, మక్కల రమణ, షైక్ షావాలి, చాంద్ బాషా, హుస్సేన్ బాష, డ్రైవర్ బాష, పండిపోటి రమణ, మక్కల శ్రీరాములు, మంజుల వెంకట రమణ, మక్కల వెంకటేశ్వర్లు, డెరంగుల నాగేష్, నర్సీపల్లి రామయ్య, కొండప్ప తదితర 80 వైసీపీ కుటుంబాల వైసీపీ నాయకులు, వైసీపీ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో సైకిల్ చెంతకు చేరారు. ఈ సందర్భంగా బీసీ మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం మరియు గౌరవం కల్పిస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బివి పక్కిరా రెడ్డి, ఎస్.వి. శివరామిరెడ్డి, కె.బాలనాగిరెడ్డి, గౌరు రామిరెడ్డి, కాట్రెడ్డి మల్లిఖార్జున రెడ్డి, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెలుగోడులో పోలీసుల కవాతు

విశాలాంధ్ర-వెలుగోడు : రానున్న సార్వత్రిక ఎన్నికలు -2024 సందర్భంగా బుధవారం వెలుగోడులో ప్రధాన రహదారి వెంట పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కవాతులో ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషణం, ఆత్మకూరు టౌన్ యస్ఐ నారాయణ రెడ్డి, వెలుగోడు ఎస్.ఐ భూపాలుడు, బిఎస్ఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వెలుగోడు పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్, పాతబస్టాండ్, ఎస్.సి.కాలనీలలో కవాతు నిర్వహించారు. పాత బస్టాండ్ నందు బహిరంగ సమావేశంలో సి.ఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా వార్డ్ ప్రజలకు ఎలక్షన్ గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఎవరైనా అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించడం జరిగినది. ప్రజలు అందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించడం జరిగింది.

గాయపడిన వెంకటేశ్వర్లను పరామర్శించిన బీసీ

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణంలోని కొండపేట కాలనీకి చెందిన సుగమంచి వెంకటేశ్వర్లు(ఎలక్ట్రిషన్) గతవారం రోజుల కిందట బైక్ పై కింద పడి నంద్యాలలోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స తీసుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా ఈ విషయం తెలుసుకున్న పట్టణ మాజీ సర్పంచ్ బి.సి. రాజారెడ్డి వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

ఆదోని టిక్కెట్ కోసం టీడీపీ- బీజేపీ మధ్య గట్టి పోటీ

జనసేన టిక్కెట్ లేనట్లేనా ....?
బీజేపీ టిక్కెట్ కోసం రమేష్‌యాదవ్ భారీ మంతనాలు

విశాలాంధ్ర- ఆదోని : రాష్ట్రంలోటీడీపీ-బీజేపీ-జనసేన పార్టీలు పొత్తు ప్రకటించడంతో పొత్తులో భాగంగా ఆదోని టిక్కెట్ కోసం టీడీపీ-బీజేపీ మధ్య భారీ పోటీ నెలకొందని విశ్వసనీయ సమాచారం. పొత్తులో భాగంగా కర్నూలు జిల్లాలో జనసేనకు ఒక్క టిక్కెట్ కూడ కేటాయించకపోవడంపై జనసైనికులు నిరాశకు గురైవారి బాధ వర్ణణాతీతమని చెప్పవచ్చు. ఇది ఇలా వుంటే అధికార పార్టీ నాయకులు పొత్తులో ఆదోనికి టిక్కెట్ ఎవరికొస్తుందోనని వేచి చూస్తున్నారు. టీడీపీ ఒంటరిగా పోటీ చేస్తోంది అనుకున్నప్పుడు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ భాస్కర్‌రెడ్డి మధ్య గట్టి పోటీ నెలకొనింది. జనసేన-టీడీపీ పొత్తులో వున్నప్పుడు ఆదోని టిక్కెట్ జనసేన నియోజకవర్గ ఇన్ చార్జీ మల్లప్పకే కేటాయిస్తారని భారీగా ప్రచారం జరిగింది. మరల టీడీపీ- జనసేన- బీజేపీ పార్టీలు పొత్తుగా ఏర్పడినందుకు ఆదోని టిక్కెట్ ఈ సారి బీజేపీకే కేటాయిస్తారని, అందులో బీజేపీ నాయకుడు రమేస్ యాదవ్‌కి వచ్చే సూచనలు అధికంగా వున్నాయని, టిక్కెట్ కోసం గత వారం రోజులుగా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరితో జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. వైకాపా అధికారంలో వచ్చినప్పటి నుండి సోషల్ మీడియా వేదికగా అభివృద్ధిపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తు వచ్చిన జనసేనకు టిక్కెట్ కేటాయించకపోవడంతో జనసైనికులు నిరుత్సాహానికి గురైయ్యా రని చెప్పవచ్చు. గత 30ఏళ్ళుగా మెగాస్టార్ కుటుంబాన్ని నమ్ముకొని సేవా కార్యక్రమాలు చేస్తూ బ్యానర్లు కడుతూ మెగా కుటుంబ మెగా అభిమాన సంఘం అధ్యక్షుడిగా రాష్ట్ర వ్యాప్తంగా పేరుపొందని మల్లప్పను పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లప్పకు అవకాశం ఇవ్వకపోవడంపై మెగా అభిమానులు, మల్లప్ప అభిమానులు, జనసైనికులు లోలోపల మదనపడుతున్నారని చెప్పవచ్చు. టీడీపీ నుండి మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, మాజీ మార్కెట్ యార్డు మదిరె భాస్కర్‌రెడ్డి టిక్కెట్ కోసం వీరి మధ్య గట్టి పోటీ వుంది. పొత్తులో భాగంగా టీడీపీకి కేటాయిస్తే మీనాక్షినాయుడు వర్సెస్ భాస్కర్‌రెడ్డి పేర్లను అధిష్టానం పరిశీలించి గెలుపుపై సర్వే కూడ చేసినట్లు తెలిసింది. ఎవరికి వారే మాకే టిక్కెట్ అంటూ చెబుకుంటున్నారే తప్పా ఇప్పటి వరకు టీడీపీ అధిష్టానం ఎవ్వరికి మాట ఇవ్వలేదని రాష్ట్ర పార్టీ వర్గాలు తెలిపాయి. ఇంతలో టీడీపీ-జనసేన-బీజేపీ 2024 ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తాయని పార్టీలు ప్రకటించడంతో బీజేపీకే ఆదోని టిక్కెట్ కేటాయించే అవకాశం వుందని గత వారం రోజుల నుండి బీజేపీ నాయకుడు రమేష్‌యాదవ్.

వైభవంగా బాపురం శ్రీ గంగాభవాని క్షేత్ర ముఖ ద్వారం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని బాపురం గ్రామంలో వెలిసిన శ్రీ గంగాదేవి క్షేత్ర ముఖ ద్వారం ప్రారంభోత్సవం పీఠాధిపతి శ్రీ బసలింగమ్మ అవ్వ ఆధ్వర్యంలో బుధవారం అట్టహాసంగా జరిగింది. బాపురం శ్రీ గంగాభవానిదేవీ ఆలయం నుండి మహిళలు, చిన్నారులు కలసాలు చేతబూని మంగళవాయిద్యాలతో భారీ ఊరేగింపుంగా మాధవరం రహదారిలోని చిన్నతుంబళం గ్రామ క్రాస్ రోడ్డులో నిర్మించిన ముఖ ద్వారం వరకు ఓం నమశ్శివాయ నామస్మరణతో చేరుకొన్నారు. ముఖ ద్వారం పై ఉంచే కలసాల కోసం పీఠాధిపతి శ్రీ బసలింగమ్మ అవ్వ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ముఖ ద్వారంపై ప్రతిష్టించారు. అనంతరం పీఠాధిపతి శ్రీ బసలింగమ్మ అవ్వ బాపురం శ్రీ గంగాభవానిదేవీ క్షేత్ర ముఖ ద్వారాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ మహోత్సవానికి వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేసీసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, మాజీ ఎంపీటీసీ యల్లప్ప, మత్స్య శాఖ సహకార సంఘం జిల్లా వైస్ చైర్మన్ పెద్ద వీరేష్, వైసీపీ నాయకులు నరవ రాజశేఖర్ రెడ్డి, చిన్న వీరేష్, బోయ కడబూరి, మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ తిక్కారెడ్డి తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ గ్రామ అధ్యక్షులు వీరేష్ గౌడ్, టీడీపీ నాయకులు శివ, చంద్ర, నరశింహులు, సీపీఎం నాయకులు తిక్కన్న, హనుమంతు పాల్గొని పీఠాధిపతి శ్రీ బసలింగమ్మ అవ్వ ఆశీస్సులు పొందారు. మధ్యాహ్నం ముఖ ద్వారం ప్రారంభోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది.

బాపురం క్షేత్ర ముఖ ద్వారాన్ని రూ. 30 లక్షలతో నిర్మించిన దాత భరత్ : బాపురంలో వెలసిన శ్రీ గంగాదేవి క్షేత్ర ముఖ ద్వారాన్ని చిన్నతుంబళం క్రాస్ రోడ్డు వద్ద కర్నాటకలోని రాయచూరుకు చెందిన వ్యాపారి రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించి పీఠాధిపతి శ్రీ బసలింగమ్మ అవ్వ చేతుల మీదుగా శ్రీ గంగాదేవికి కానుకగా సమర్పించారు. గ్రామ ప్రజలకు, పెద్దకడబూరు మండల ప్రజలకు శ్రీ గంగాభవానిదేవీ ఆశీస్సులు మెండుగా ఉండాలని ముఖ ద్వారం నిర్మాణ దాత భరత్ దంపతులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక ప్రహరి నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి ప్రత్యేక నిధుల ద్వారా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ముస్లిం మైనార్టీల స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులను బుధవారం దువా చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు.నందికొట్కూరు పట్టణంలో కేజీ రోడ్డు ప్రధాన రహదారిలో ఉన్న ముస్లిం మైనార్టీల స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ శిధిలావస్థలో ఉండడంతో పట్టణ ప్రజలు మరియు మైనార్టీ నాయకులు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి దృష్టికి తీసుకు రావడంతో వెంటనే స్పందించి ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి కి తెలియజేయడంతో సానుకూలంగా స్పందించి సుమారు రూ.19లక్షలు మరియు మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి రూ.6 లక్షలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఫ్తి అబ్దుల్ రహిమాన్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సుకుర్ మియ్యా, పట్టణ అధ్యక్షులు మన్సూర్, మైనారిటీ జోనల్ ఇంఛార్జి అబూబక్కర్, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, కౌన్సిలర్ లు అబ్దుల్ హమీద్, అబ్దుల్ రవూఫ్, చాంద్ భాష, ప్రభుత్వ ఖాజీ జలాల్ మోలిసా, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సుకుర్ మియ్యా, వజీర్ భాష, ముతవల్లీ అబ్దుల్ ఖాదర్, సలాం ఖాన్, ఆశాం, ఉస్మాన్, శఫీ, అబ్దుల్లా, సన అబ్దుల్లా, అహ్మద్ నాయక్, షేక్ నాయబ్, ఇర్ఫాన్, మహబూబ్, ఉస్మాన్ తదీతరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : నంద్యాల మండలంలోని పొలూరు గ్రామంలో ఎంపీ నిధులకింద రూ.10 లక్షల మంజూరయ్యానన్నారు. దీంతో పోలూరు గ్రామంలో సీసీ రోడ్లు,అంతర్గత రోడ్లు అభివృద్ధి పనులను నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి పథంలో పోలూరు గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు ముందుకు సాగుతున్నామన్నారు. ముఖ్యంగా ప్రజలు, రైతులు ఇబ్బంది పడకుండా రైతు భరోసా కేంద్రాలు,గ్రామ సచివాలయాలు నంద్యాల నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గతంలో ఎన్నడులేని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని గ్రామ ప్రజలకు తెలియ జేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్ర భుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరే విధంగా గ్రామ వాలంటీర్లు కృషి చేయాలన్నారు. అన్ని అర్హతలు ఉండి పెన్షన్స్ రానివారు గ్రామ సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, పోలూరు నాగేశ్వర్రెడ్డి, పాణ్యం మాజీ జెడ్పిటిసి సభ్యులు సూర్యనారాయణ రెడ్డి,ఎంపీపీ శెట్టిప్రభాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తల్లి కూతురు మృతి

విశాలాంధ్ర-శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో తల్లి, కూతురు మృతి చెందిన సంఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది.సౌభాగ్యం పౌడర్ తీవ్ర ప్రమాదకర ప్రాణాలు తీసే పౌడర్ భహిరంగ మార్కెట్ లో యదేచ్చగా విక్రయాలు జరుగుతుంటే ప్రభుత్వం ఎందుకు నిషేదించలేదు అని అవేదనతో మండల వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కల్లాపి చల్లె సౌభాగ్యం మందు ను సేవించి ఇందుమతి 26 అను మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సౌభాగ్యం మందు సేవించిన అనంతరం తన మూడు నెలల చిన్నారి ఏడుస్తుందని పాలు ఇవ్వడం తో చిన్నారి సైతం మృతి చెందినట్లు పేర్కొన్నారు. పంచనామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్య శాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఫిట్టర్ కానీ ఫిట్టర్‌కు స్థానచలనం కల్పించాలి

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్: నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని నీళ్ల ట్యాంకి పరిధిలోని తాగునీటి వ్యవస్థను ప్రక్షాళన చేసి ఫిట్టర్ కాని ఫిట్టర్‌కు స్థాన చలనం కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం రాయలసీమ జిల్లాలు ఇన్చార్జి రవీంద్ర నాయక్, షేక్ రియాజ్ వెంకటసుబ్బన్నలు సంబంధిత అధికారులను కోరారు. బుధవారం నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థి సంఘల నాయ కులు పరిశీలించారు. తాగునీటికి సప్లై అవుతున్న పైపులైన్లలో మురుగునీరు కల వడంతో పిట్టర్ కానీ ఫిట్టర్ పర్యవేక్షణ లోపంతోనే కలుషితమైన తాగునీరు సప్లై అవుతుందన్నారు. దీంతో ప్రజలకు వాంతులు, విరేచనాలు,అస్వస్థత గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లేని పక్షంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం మున్సిపల్ కార్యాలయం స్థానిక ప్రజలతో కలిసి ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

పాములపాడు : స్థానిక జెడ్‌పి హైస్కూల్లో పది విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామ్స్ సందర్భంగా జాయ్ ఫీస్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు బట్టు రాహుల్, చెరుకు చైతన్య, మల్లికార్జున, పనింద్ర ఆధ్వర్యంలో పదో తరగతి ఎగ్జామ్ కిట్లను పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేశారు

వైసీపీ చేసింది గోరంత - ప్రచారం కొండంత- మాజీమంత్రి

విశాలాంధ్ర - చాగలమర్రి : పరిపాలన చేతగాని జగన్ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని మాజీ మంత్రి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. బుధవారం చాగలమరిలోని 210,211 బూతులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ చాగలమర్రి మండలంలో అత్యధిక సంఖ్యలో వైసిపి నాయకులు టిడిపిలో చేరారు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాయలసీమలో పర్యటించినప్పుడు రాయలసీమలో జరిగిన అభివృద్ధి గురించి ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. రాయలసీమలో ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదన్నారు. రాయలసీమలో తాగునీటి సమస్య, రైతు సమస్యల గురించి అసలు పట్టించుకోవడం లేదన్నారు. రాయలసీమ ద్రోహులు వైసిపి నాయకులు అన్నారు. వైసిపి నాయకులను ఇళ్లల్లో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపి నాయకులు అభివృద్ధి చేసింది గోరంత అయితే పబ్లిసిటీ మాత్రం కొండంత చేసుకుంటున్నారు అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ భాష,టిడిపి నాయకులు,గుత్తి నర్సింహులు, కొలిమి హుస్సేన్ వల్లి , కొలిమి మాబు షరీఫ్, మౌలాలి, క్లస్టర్ ఇంచార్జ్ అజీమ్, ముల్లా గఫార్, నూర్ బాష, జెట్టి నాగరాజు, మాబులాల్, ఎన్ ఎం డి రఫీద్దీన్,టైలర్ ఖాధర్,అజీం, రియాజ్, కరిముల్ల, హనీఫ్, తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో కేంద్ర బలగాల కవాతు

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా జిల్లా ఎస్పీ, ఎమ్మిగనూరు డిఎస్పీ ఆదేశాల మేరకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు గోనెగండ్ల సీఐ రామకృష్ణయ్య తెలిపారు. అందులో భాగంగా గోనెగండ్లకు రెండు కంపెనీల శశస్త్ర సీమాబల్ కు చెందిన కేంద్ర సాయుధ బలగాలు బుధవారం చేరుకున్నట్లు ఆయన తెలిపారు.ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మరియు ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా శశస్త్ర సీమాబల్ అసిస్టెంట్ కమాండెంట్ రాజేష్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు స్థానిక పోలీసులతో మండల హెడ్ క్వార్టర్ తో పాటు మండల పరిధిలోని కున్నూరు గ్రామంలో ఏరియా డామినేషన్ కోసం ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

మహిళల అభివృద్ధికి పెద్ద పీట

విశాలాంధ్ర - వెల్దుర్తి : వైయస్ఆర్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి పెద్ద పీత వేశారని ఎమ్మెల్యే కె.శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం మండల కార్యాలయ ఆవరణలో 4వ విడత వైఎస్ఆర్ చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.శ్రీదేవమ్మ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 45 - 60 ఏళ్ల వయస్సులోపు గల మహిళలందరికీ ఒక్కొక్క విడతలో రూ.18,750లు చొప్పున నాలుగు విడతలకు కలిపి రూ.75వేల మొత్తాన్ని ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ప్రతి అర్హులైన ప్రతి మహిళ ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా నవ రత్నాలు, ఆసరా, అమ్మఒడి, చేయూత పథకాల ద్వారా మహిళలకు ప్రభుత్వం ఎంతో ఆర్థికంగా భరోసానిచ్చిందన్నారు. వైయస్ఆర్ చేయూత 4వ విడతలో మండలంలో 3839మంది మహిళలకు రూ.7.60 కోట్ల మెగా చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో ఏపిఎం చంద్రశేఖర్, మండల వైసీపీ నాయకులు రవిరెడ్డి, మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ముత్యాల శైలజ, జడ్పిటిసి సుంకన్న, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, ఎంపిటిసి సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచ్లు, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు సరఫరా

విశాలాంధ్ర-ఆస్పరి : మండల పరిధిలోని తొగలగల్లు గ్రామంలో కొలిసే వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ భూమినీల చెంచు లక్ష్మి సమేత ఓబులేసు స్వామి ఉత్సవాలను పురస్కరించుకొని జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జగన్నాథం ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా బుధవారం ఉచిత త్రాగునీరును సరఫరాను చేపట్టారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ తొగలగల్లు గ్రామంలో మూడు రోజులు పాటు శ్రీశ్రీ భూమినీల చెంచు లక్ష్మి సమేత ఓబులేసు స్వామి ఉత్సవాలను ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో అంగారంగా వైభవంగా జరుపుకుంటారని అన్నారు. ప్రస్తుతం గ్రామంలో త్రాగునీటి కొలత తీవ్రంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తొగలగల్లు గ్రామంలో తాగు నీరు కోసం ప్రజలు పండుగ సమయంలో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి వెంకప్ప ఆదేశాల మేరకు గ్రామంలో వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రజలకు ఉచిత త్రాగునీరు సరఫరా చేసామన్నారు. జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జగన్నాథం సొంత ఖర్చులతో త్రాగునీరును వాటర్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తుండటంతో ప్రజలు, మహిళలు హర్షం వ్యక్తం చేశారు.